పోలీసులకు సవాల్‌గా మారిన హత్యోదంతం

నేలకొండపల్లిలో దంపతుల హత్యపై పలు కోణాల్లో విచారణ

నిందితుల జాడ కోసం గాలింపు ముమ్మరం చేసిన పోలీసులు

కూసుమంచి (నేలకొండపల్లి), నవంబర్ 28 : నేలకొండపల్లిలో బుధవారం జరిగిన దంపతులు యర్రా వెంకటరమణ, కృష్ణకుమారి హత్యోదంతం పోలీసులకు సవాల్‌గా మారింది. అయితే దంపతుల హత్యపై వారి బంధువులు, స్థానికులు, పోలీసుల్లో సైతం పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి. ఇల్లు అద్దెకు కావాలని దంపతుల వద్దకు కొద్ది రోజుల క్రితం వచ్చింది ఎవరు? తిరిగి సోమవారం రాత్రి, మంగళవారం రాత్రి వచ్చిన మహిళలు చున్నీలు కట్టుకొని, చేతులకు గ్లౌజులు, కాళ్లకు సాక్స్‌లు వేసుకొని హత్య చేయడానికే వచ్చారా? హత్య తర్వాత ఆనవాళ్లు లేకుండా చేసేందుకే ఇలాంటి పకడ్బందీ జాగ్రత్తలు తీసుకున్నారా? అంటే అవుననే అనిపిస్తోంది. అదే.. దొంగలైతే ఇలా ఆ కుటుంబంతో కలిసి ఉండరని, మంగళవారం రాత్రితో కలుపుకొని మూడు దఫాలుగా ఇంటికి వచ్చి వెళ్లే అవకాశం కూడా లేదు. వచ్చిన ఆ మూడు రోజులు ఏం మాట్లాడారు? ఎంతసేపు అక్కడ ఉన్నారు? ఉన్న సమయంలో ఏం చేశారనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మంగళవారం రాత్రి ఆ దంపతులు తిన్న భోజనంలో విషం కలిపి స్పృహతప్పి పడిపోయిన తర్వాత శ్వాస ఆడకుండా చేసి చంపారనే అనుమానం కూడా కలుగుతున్నది. మూడు దఫాలుగా వెంకటరమణ ఇంటి పరిసరాల్లోకి వచ్చిన వాహనాలు? వాటి నెంబర్లు? వెంకటరమణ, ఆయన భార్య ఫోన్ కాల్ వివరాలు సేకరించే పనిలో రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి, సీఐ సంజీవ్, ఎస్సై సంతోశ్ నిమగ్నమయ్యారు.

నగల చోరీ జరగలేదు.. ఫోన్లు ఎత్తుకెళ్లారు..

డబ్బు, నగల కోసం వచ్చిన వారైతే కృష్ణకుమారి మెడలోని బంగారు గొలుసు, ఇంట్లోని నగలు, డబ్బులు ఎత్తుకెళ్లాలి. కానీ.. అలా జరగలేదు. పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో కూడా బంగారం పోయినట్లు పేర్కొనలేదు. దీంతో పలు అనుమానాలు తలెత్తుతున్నాయి. హత్య చేసిన వారు ఫోన్లు ఎత్తుకెళ్లారంటే ఆ ఫోన్లతోనే హంతకులు మాట్లాడి ఉంటారనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. హత్య జరిగిన ఇంటి చుట్టూ సీసీ కెమెరాల ద్వారా వాహనాలు, వ్యక్తుల రాకపోకలపై నిశితంగా పరిశీలిస్తున్నారు. కొద్ది నెలలుగా వెంకటరమణ తాలూకు పరిస్థితులు, వారి కుటుంబ నేపథ్యంపై పోలీసులు ఫోకస్ పెట్టి అన్ని కోణాల్లో దర్యాప్తు ముమ్మరం చేశారు. క్లూస్ టీం, తిన్న ఆహారం నివేదిక, పోస్టుమార్టం రిపోర్టు, ఫోన్ సమాచారం, సీసీ పుటేజీల ఆధారంగా జంట హత్యల మిస్టరీ వీడనున్నది.

పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నాం: ఏసీపీ తిరుపతిరెడ్డి

జంట హత్యల వెనుక ఉన్న విషయాలపై అన్ని కోణాల్లో విచారణ చేపడుతున్నాం. నిత్యం రద్దీగా ఉంటే ప్రాంతంలో జరిగిన ఆ ఘటన వెనుక ఎవరు ఉన్నారనే దారిపై విచారణ ముమ్మరం చేశాం. పూర్తిస్థాయి విచారణ చేసిన తర్వాత హత్యలకు సంబంధించిన వివరాలు వెల్లడిస్తాం.

వైద్య శాఖ అవసరాలపై నివేదిక ఇవ్వండి

అధికారులను ఆదేశించిన కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

వైద్యాధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం సిటీ, నవంబర్ 28: జిల్లా వైద్య శాఖ పరిధిలోని అవసరాలన్నింటినీ గుర్తించి, శుక్రవారానికి నివేదిక ఇవ్వాలని అధికారులను కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశించారు. డిసెంబర్ 6న రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఖమ్మానికి వస్తున్నారని చెప్పారు. ఆయన గురువారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారులతో సమావేశమయ్యారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంత్రి నిర్వహించే సమీక్ష సమావేశానికి వైద్యాధికారులంతా హాజరు కావాలని ఆదేశించారు. జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతిబాయి, కేజీఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.రాజేశ్వరరావు, డీసీహెచ్ఎస్ డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మహా రుద్రయాగానికి ఎంపీ విరాళం

అయ్యప్పస్వాములతో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

ఖమ్మం సిటీ, నవంబర్ 28: ఖమ్మంలో సహస్ర చండీసహిత మహా రుద్రయాగం కొనసాగుతున్నది. ఐదవ రోజైన గురువారం ఈ యాగానికి రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర హాజరయ్యారు. యాగ క్రతువుకు రూ.3లక్షలు విరాళంగా అందించారు. యాగ బ్రహ్మ రాజోలు భాను రవికిరణ్ శర్మ, యాగ కర్త దండ్యాల లక్ష్మణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన సేవాసమితి ట్రస్ట్‌కు రూ.లక్ష..

ఖమ్మం, నవంబర్ 28: నగరంలోని ముస్తాఫా నగర్ పెట్రోల్ బంక్ సమీపానగల శ్రీదివ్య మణికంఠ అన్నదాన సేవాసమితి ట్రస్ట్‌ను రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర గురువారం సందర్శించారు. అయ్యప్ప స్వాములతో కలిసి పూజలు చేశారు. ట్రస్ట్‌కు రూ.లక్ష అందించారు. స్వాములకు అన్నప్రసాదాన్ని ప్రారంభించారు. ఆయనను ట్రస్ట్ చైర్మన్ చిర్రా రవి తదితరులు సత్కరించి ప్రసాదం అందజేశారు.

పోటు ప్రసాద్ కుటుంబీకులకు పరామర్శ

పోటు ప్రసాద్ కుటుంబీకులను పరామర్శిస్తున్న తాతా మధు, వద్దిరాజు రవిచంద్ర

ఖమ్మం, నవంబర్ 28: సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ కుటుంబీకులను వారి ఇంటి వద్ద బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు సూదన్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర గురువారం పరామర్శించారు. పోటు ప్రసాద్ మృతిపట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. బీఆర్ఎస్ రూరల్ మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, నాయకులు ఖమర్, శీలంశెట్టి వీరభద్రం, ముత్యాల వెంకట అప్పారావు, ఉద్యమకారులు బొమ్మెర రాంమూర్తి, డోకుపర్తి సుబ్బారావు, పగడాల నరేందర్, గొట్టిముక్కల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మంలో అన్న క్యాంటీన్

ఖమ్మం, నవంబర్ 28: నగరంలోని త్రీ టౌన్‌లో అన్న ఎన్టీఆర్ క్యాంటీన్‌ను ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర గురువారం ప్రారంభించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. క్యాంటీన్ నిర్వాహకుడైన ఎన్‌బీకే సేవాసమితి అధ్యక్షుడు నల్లమల రంజిత్‌ను, ఆయన బృందాన్ని అభినందించారు. బీఆర్ఎస్ రూరల్ మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, నాయకులు ముత్యాల వెంకట అప్పారావు, బొమ్మెర రామ్మూర్తి, సద్దాం షేక్ తదితరులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

తేమశాతం రాగానే ధాన్యం కొనుగోలు చేయాలి

అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి

మధిర: అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్, వేంసూరులో జిల్లా వ్యవసాయాధికారి పుల్లయ్య

మధిర/మధిర రూరల్, నవంబర్ 28: ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం తేమశాతం రాగానే కొనుగోలు చేసి తరలించాలని అదనపు కలెక్టర్ పీ.శ్రీనివాస్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. మధిరలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం, సీసీఐ ద్వారా దెందుకూరులో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రం, మధిర మండల సరిహద్దులో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును ఆయన గురువారం సందర్శించారు. ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం నాణ్యత ప్రమాణాలను పరిశీలించి తేమశాతం రాగానే కాటా వేసి కొనుగోలు చేయాలన్నారు. ధాన్యం కొనుగోళ్లు సకాలంలో పూర్తయ్యే విధంగా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. పత్తి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని సూచించారు. అదనపు కలెక్టర్ వెంట తహసీల్దార్ ఆర్ రాంబాబు, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లను పకడ్బందీగా నిర్వహించాలి: ఆర్డీవో

వేంసూరు, నవంబర్ 28: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎటువంటి అవకతవకలు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని కల్లూరు ఆర్డీవో రాజేంద్రగౌడ్ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. గురువారం మండలంలోని దుద్దెపూడి, భీమవరం ధాన్యం కొనుగోలు కేంద్రాలల్లో వచ్చిన ఆరోపణలపై ఆయన ఆయా గ్రామాల్లో విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. దుద్దెపూడి, భీమవరం కొనుగోలు కేంద్రాల్లో సరఫరా చేసిన గన్నిసంచుల వివరాలు, రైతుల పేర్లు, ట్రాక్‌షిట్‌లు సక్రమంగా ఉన్నాయని తెలిపారు. సోమవారం రాత్రి దుద్దెపూడి గ్రామానికి చెందిన దళారీ నుంచి భీమవరం ఐకేపీ కొనుగోలు కేంద్రానికి లారీలో ధాన్యం తరలిస్తుండగా రైతులు అడ్డుకొని సమాచారం ఇచ్చారని, లారీలోని 400 బస్తాల గాను 350 బస్తాలను దళారీ వెనక్కు తీసుకెళ్లడంతో మిగిలిన 50 బస్తాలను తహసీల్దార్ సీజ్ చేశారని పేర్కొన్నారు. అదేవిధంగా వెంకటాపురంలో ఏర్పాటు చేసిన సొసైటీ కొనుగోలు కేంద్రానికి ఆంధ్రా నుంచి ధాన్యం తీసుకొచ్చారనే రైతుల ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టామని, ఇలాంటివి పునరావృతమైతే కఠిన చర్యలు తీసుకుంటామని సీఈవోను హెచ్చరించారు. ఆర్‌డీవో వెంట సివిల్‌సప్లయ్ డీటీ సత్యనారాయణ, తహసీల్దార్ ఎంఏ రాజు, ఎస్సై వీరప్రసాద్, ఆర్ఐ శ్రీను ఉన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి జిల్లా వ్యవసాయాధికారి

వేంసూరు, నవంబర్ 28: మండలంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా వ్యవసాయాధికారి ధనసరి పుల్లయ్య గురువారం సందర్శించారు. మండలంలోని పల్లెవాడ, మర్లపాడు, చౌడవరం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి కొనుగోలు వివరాలు ఎప్పటికప్పుడు ఓపీఎంఎస్ సైట్‌లో నమోదు చేస్తే 48 గంటలల్లో మద్దతు ధరతో పాటు బోనస్ రైతుల ఖాతాల్లో జమవుతుందని తెలిపారు. అదేవిధంగా యాసంగిలో కూడా పంటల నమోదు సక్రమంగా చేయాలని ఏఈవో షేక్ కౌసర్‌బీను ఆదేశించారు. కార్యక్రమంలో ఏవో రామ్మోహన్, ఏఈవో షేక్ కౌసర్‌బీ, కోట సత్యనారాయణ, పీఏసీ ఇన్‌చార్జి గోపి, రైతులు సత్యనారాయణరెడ్డి, కోట సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

కూసుమంచి, నవంబర్ 28: చేపలవేట కోసం అక్రమంగా వినియోగిస్తున్న విద్యుత్ తీగ తగిలి ఓ వ్యక్తి మరణించిన ఘటన కూసుమంచి మండలం ముత్యాలగూడెలో చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం.. ముత్యాలగూడేనికి చెందిన పెద్ది మల్లయ్య తన చేపల చెరువులో క్యాట్ ఫిష్ పెంచుతున్నాడు. అతడి వద్ద అదే గ్రామానికి చెందిన పొలంపల్లి లక్ష్మీనారాయణ (35) పనిచేస్తున్నాడు. పనిలో భాగంగా సదరు లక్ష్మీనారాయణ రోజూ చికెన్ వ్యర్థాలను చెరువులోని చేపలకు దాణాగా వేస్తుంటాడు. ఈ క్రమంలో గురువారం కూడా దా ణా వేయాలని లక్ష్మీనారాయణకు మల్లయ్య సూ చించారు. దీంతో లక్ష్మీనారాయణ చెరువు వద్దకు వెళ్లాడు. ఈ క్రమంలో విద్యుత్ స్విచ్‌బోర్డు వద్ద హోల్డర్ పెట్టాలని లక్ష్మీనారాయణకు మల్లయ్య సూచించారు. దీంతో లక్ష్మీనారాయణ అక్కడికి వెళి స్విచ్‌బోర్డును తాకగా.. విద్యుత్ షాక్ తగిలి అతడు మరణించాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కూసుమంచి ఎస్సై నాగరాజు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆ మహిళల ఆచూకీ తెలిస్తే చెప్పండి: ఎస్ఐ

కూసుమంచి (నేలకొండపల్లి), నవంబర్ 28: నేలకొండపల్లిలో ఇటీవల జరిగిన వృద్ధ దంపతుల హత్య కేసులో గుర్తుతెలియని ఇద్దరు మహిళలపై అనుమానాలు ఉన్నాయని నేలకొండపల్లి ఎస్ఐ సంతోశ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 25, 26 తేదీల్లో ఆ గ్రామంలో మాస్కులు, స్కార్ఫ్‌లు, గ్లౌజులు ధరించి గుర్తుతెలియని విధంగా ఉన్న ఇద్దరు మహిళలు తిరిగారని అన్నారు. ఆ మహిళల ఆచూకీ తెలిస్తే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు.

నాగభూషణానికి జడ్పీ మాజీ చైర్మన్ పరామర్శ

మధిర, నవంబర్ 28: మధిరలోని రామా ఫొటో స్టూడియో అధినేత యడవల్లి నాగభూషణం ఇటీవల హార్ట్ ఆపరేషన్ చేయించుకొంటి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజు గురువారం నాగభూషణం నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

పోస్టర్ ఆవిష్కరణ

ఖమ్మం ఎడ్యుకేషన్, నవంబర్ 28: మాదక ద్రవ్యాల విక్రయం–వినియోగం దుష్పరిణామాలు, పర్యవసానాలపై అవగాహన పోస్టర్‌ను నగరంలోని ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ కళాశాల ఎన్‌సీసీ–ఎన్ఎస్ఎస్ విభాగాలు రూపొందించాయి. దీనిని గురువారం కళాశాలలో ప్రిన్సిపాల్ జాకీరుల్లా ఆవిష్కరించారు. వైస్ ప్రిన్సిపాల్ శాస్త్రి పాల్గొన్నారు.

ప్రైవేట్ ఆసుపత్రుల్లో డీఎంహెచ్‌వో తనిఖీలు

తనిఖీ చేస్తున్న డీఎంహెచ్‌వో డాక్టర్ కళావతిబాయి

ఖమ్మం సిటీ, నవంబర్ 28: నగరంలోని ప్రైవేటు ఆసుపత్రుల్లో ఇష్టానుసారంగా వైద్యం చేస్తే సహించేది లేదని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి(డీఎంహెచ్‌వో) డాక్టర్ కళావతిబాయి హెచ్చరించారు. ఆర్ఎంపీలకు ఇంజక్షన్ వేసే అర్హత కూడా లేదన్నారు. వారు కేవలం ప్రాథమిక చికిత్సకే పరిమితం కావాలని స్పష్టం చేశారు. నగరంలోని వివిధ ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఆమె గురువారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. కొత్త బస్టాండ్ సమీపంలోని ఆర్ఎంపీ అజయ్ నిర్వహిస్తున్న ఆరు బెడ్ల ఆసుపత్రిని పరిశీలించారు. ఆ ఆర్ఎంపీని మందలించి, ఆయన ఆస్పత్రిని సీజ్ చేశారు. పక్కనే ఉన్న మెడికల్ షాపును కూడా పరిశీలించి, నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్హతగల డాక్టర్ ఇచ్చిన ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు ఇస్తే ఔషధ నియంత్రణ శాఖకు చెప్పి మూయిస్తానని హెచ్చరించారు. అక్కడి నుంచి ఆర్‌జేఆర్ హెర్బల్ ఆసుపత్రికి వెళ్లారు. హోమియో వైద్యమే చేయాలని, అల్లోపతిక్ వైద్యం చేస్తే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఆర్ఓఆర్ పక్కనున్న మయూరి ఆసుపత్రిలో అబార్షన్లు జరుగుతున్నాయన్న ఫిర్యాదుతో దానిని తనిఖీ చేశారు. ఆపరేషన్ థియేటర్, ల్యాబ్, మందుల షాపును పరిశీలించారు. పీజీ చేయకుండా బోర్డు ఎందుకు పెట్టారని నిర్వాహకులను నిలదీశారు. నిబంధనలు పాటించకుండా అబార్షన్లు చేసినా, మరోసారి ఫిర్యాదు వచ్చినా ఆస్పత్రిని సీజ్ చేస్తానని హెచ్చరించారు. డీఎంహెచ్‌వో డాక్టర్ కళావతిబాయి మాట్లాడుతూ.. ప్రైవేట్ ఆసుపత్రుల వైద్యులు అనవసరంగా వైద్య పరీక్షలు చేస్తున్నట్లుగా, ఇష్టానుసారంగా మందులు రాస్తున్నట్లుగా ఆరోపణలు వస్తున్నాయని చెప్పారు. ధనార్జనే ధ్యేయంగా సాగుతున్న ఆస్పత్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సైదులు, పీవో (సీహెచ్ఐ) డాక్టర్ చందూనాయక్, పీవో (ఎన్‌సీడీ) డాక్టర్ రామారావు, డెమో జి.సాంబశివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యాదవ, కురుమ సంఘం ఆధ్వర్యంలో వనసమారాధన

మాట్లాడుతున్న రాష్ట్ర గొర్రెల సంఘం కార్పొరేషన్ మాజీ చైర్మన్ దూదిమెట్ల బాలరాజుయాదవ్

పెనుబల్లి, నవంబర్ 28: యాదవ, కురుమ సంఘం ఆధ్వర్యంలో గురువారం మండలంలోని నీలాద్రిశ్వర ఆలయంలో వనసమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర గొర్రెల సంఘం కార్పొరేషన్ మాజీ చైర్మన్ దూదిమెట్ల బాలరాజుయాదవ్ పాల్గొని మాట్లాడారు. నీతి నిజాయితీకి, నమ్మకానికి మారుపేరు యాదవులని, ప్రముఖ ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి పూనుకున్నది యాదవులేనన్నారు. మాజీ జడ్పీటీసీ చెక్కిలాల మోహన్‌రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, ఖమ్మం కార్పొరేటర్ పగడాల నాగరాజు, నాయకులు వంకాయలపాటి వెంకటేశ్వరరావు, మేకల మల్లిబాబుయాదవ్, చిత్తారు శ్రీహరి, లక్ష్మణరావు, బొక్క కృష్ణవేణి, షకీలాల విజయ, శ్రీనివాసరావు, కొప్పుల గోవిందరావు, కర్రి కమలాకర్, నాగేశ్వరరావు, గొల్ల గోపి, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

వీరస్వామిని పరామర్శించిన దూదిమెట్ల

పెనుబల్లి, నవంబర్ 28: మండలంలోని టేకులపల్లి గ్రామానికి చెందిన రిటైర్డు ఉపాధ్యాయుడు గోళ్ల వీరస్వామిని గురువారం ఆయన నివాసంలో రాష్ట్ర గొర్రెల మేకల కార్పొరేషన్ సంఘం మాజీ అధ్యక్షుడు దూదిమెట్ల బాలరాజుయాదవ్, ఖమ్మం డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం పరామర్శించారు. ఇటీవల వీరస్వామి అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లో చికిత్స పొంది విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న వారు ఆయన ఇంటికెళ్లి పరామర్శించారు. ఖమ్మం నగర కార్పొరేటర్ పగడాల నాగరాజుయాదవ్, గోపియాదవ్ పాల్గొన్నారు.

శ్రీసిటీ ఎండీ 'గరికపాటి'కి పితృవియోగం

ఖమ్మం రూరల్, నవంబర్ 28: ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి, శ్రీసిటీ ఎండీ గరికపాటి వెంకట్రావుకు పితృవియోగం కలిగింది. ఆయన తండ్రి గరికపాటి రాఘవయ్య (95) ఖమ్మం రూరల్ మండలం కరుణగిరి వద్ద ఉన్న వారి నివాసంలో గురువారం మరణించారు. విషయం తెలుసుకున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.. వెంటనే అక్కడికి వెళ్లి రాఘవయ్య భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుమారులు వెంకట్రావ్, అంజనేయప్రసాద్‌లకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో నాయకులు బాగం హేమంతరావు, మహ్మద్ మౌలానా, దండి సురేశ్, బండి జగదీశ్, మన్నేటి నాగేశ్వరరావు, కారం శ్రీను, రామారావు, చల్లపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలను సందర్శించిన జడ్పీ సీఈవో

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న జడ్పీ సీఈవో దీక్ష

సత్తుపల్లిటౌన్, నవంబర్ 28: మండలంలోని కిష్టారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జడ్పీ సీఈవో దీక్ష గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా తరగతి గదులు, మధ్యాహ్న భోజనం, పాఠశాల పరిసరాలు తనిఖీ చేశారు. పాఠశాల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలో కోతల బెడద నివారణకు తగు చర్యలు తీసుకోవాలని సింగరేణి పీవోను ఆదేశించారు. టైల్స్ వేయించాలని ఎండీవోను ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి ఫొటోలు దిగారు. కార్యక్రమంలో ఎంఈవో నక్క రాజేశ్వరరావు, పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం సయ్యద్ సమద్, మహమ్మద్ రియాజుద్దీన్, రత్నాకర్, వెంకటేశ్వరరావు, కళావతి, నాగరాజు, నాగేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

దీక్షాదివస్‌ను విజయవంతం చేయండి

సత్తుపల్లి, నవంబర్ 28 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ఖమ్మం నగరంలో శుక్రవారం చేపట్టనున్న దీక్షా దివస్ కార్యక్రమానికి వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ చేపట్టిన నిరవధిక నిరాహార దీక్ష చరిత్రలో నిలిచిపోతుందని, ఆ రోజును గుర్తు చేసుకునేందుకు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు మార్గదర్శకత్వంలో శుక్రవారం ఉదయం 9 గంటలకు ఖమ్మంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో దీక్షా దివస్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, మండల, గ్రామపార్టీ అధ్యక్షులు తరలిరావాలని ఆయన కోరారు.

'ఉద్యోగులు, ఉపాధ్యాయులకు కనీస వేతనమివ్వాలి'

ఖమ్మం రూరల్/ ఎర్రుపాలెం/ ముదిగొండ/తిరుమలాయపాలెం, నవంబర్ 28: కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు, అర్బన్ రెసిడెన్షియల్ స్కూళ్లు, సమగ్ర శిక్ష అభియాన్‌లలో పనిచేస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, వర్కర్లకు కనీస వేతనం మంజూరు చేయాలని యూటీఎఫ్ ఖమ్మం రూరల్, ఎర్రుపాలెం, ముదిగొండ, తిరుమలాయపాలెం మండల కమిటీలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు ఆయా మండలాల్లోని కేజీబీవీ ఎదుట మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఇక్కడి ఉపాధ్యాయులు గురువారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. నాయకులు నవీన్‌కుమార్, పణతి మహేశ్, అనుమోలు కోటేశ్వరరావు, కంచర్ల శ్రీనివాసరావు, నండ్రు వెంకటేశ్వరరావు, పీ.సురేశ్, రాంబాబు, జహీర్, కిషన్, రవికిరణ్, గమిని అశోక్, అక్కినపల్లి విజయ్‌కుమార్, హైమవతి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

దీక్షా దివస్‌కు భారీగా తరలిరావాలి

ఖమ్మం రూరల్, నవంబర్ 28: ఖమ్మంలోని తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగే దీక్షా దివస్ కార్యక్రమానికి మండలం నుంచి ప్రజలు, పార్టీ శ్రేణు లు అధిక సంఖ్యలో తరలిరావాలని బీఆర్ఎస్ ఖమ్మం రూ రల్ మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఉదయం 10గంటలకు ప్రారంభమ య్యే కార్యక్రమాలను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

దీక్షా దివస్‌ను విజయవంతం చేయాలి

కారేపల్లి, నవంబర్ 28: బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో శుక్రవారం తలపెట్టిన దీక్షాదివస్‌కు మండలం నుంచి పార్టీ కార్యకర్తలు తరలివెళ్లి విజయవంతం చేయాలని దిశకమిటీ మాజీ సభ్యుడు లకావత్ లక్ష్మణ్ గురువారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

'ఓపెన్' అడ్మిషన్లకు ప్రత్యేక షెడ్యూల్

ఖమ్మం ఎడ్యుకేషన్, నవంబర్ 28: తెలంగాణ స్టేట్ ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్లకు ప్రత్యేక షెడ్యూల్ నిర్వహిస్తున్నట్లు డీఈవో సోమశేఖర శర్మ, కోఆర్డినేటర్ మద్దినేని పాపారావు ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 2 నుంచి 11వ తేదీ వరకు అడ్మిషన్లు ఉంటాయని పేర్కొన్నారు. వివరాలకు 8008403522 నంబర్‌లో సంప్రదించవచ్చని సూచించారు.

వసతి గృహాల్లో నాణ్యమైన వంటలు తయారు చేయాలి

కారేపల్లి, (ఏన్కూర్) నవంబర్ 28: వసతి గృహాలలో నాణ్యమైన, రుచికరమైన వంటలను తయారు చేసి విద్యార్థులకు అందించాలని ఏటీడీవో జహీరుద్దీన్ నిర్వాహకులను ఆదేశించారు. ఏన్కూర్ మండలం మూలపోచారంలోని సమీకృత గిరిజన బాలుర వసతి గృహంలో గురువారం వంటలు తయారుచేయడంపై నిర్వహకులకు ఒక్క రోజు శిక్షణ ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు బయటి తినుబండారాలను హాస్టల్‌లోకి అనుమతించొద్దన్నారు. అనంతరం వంటగది, నిల్వఉన్న ఆహారపదార్థాలు, మరుగుదొడ్లను పరిశీలించారు.

సంఘ సంస్కర